డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్పల్లి, జూలై 25 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు ప్రభుత్వం దోస్త్ ద్వారా ప్రత్యేక షెడ్యూల్‌ను విడుదల చేసిందని ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చేరేందుకు ఈనెల 25 నుంచి వచ్చేనెల 2 వరకు గడువు ఉన్నదని పేర్కొన్నారు. ఆసక్తి ఉండి సిరికొండ, ధర్పల్లి మండలాల్లో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీఏ ఇంగ్లిష్ మీడియంలో 51, బీఏ తెలుగు మీడియంలో 51, బీకాం (సీఏ)కు 105, బీఎస్సీ లైఫ్‌సైన్స్‌లో 44, బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 43 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానం పొందిన ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి, జూలై 25 : అమృతాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రమోషన్, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కిషన్, సురేశ్, శోభారాణి, ఉషారాణి, నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు రమాదేవి, రాజేశ్వర్, సుజాతను గురువారం సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పవన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి..

కోటగిరి, జూలై 25: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాత ఇండ్లు కూలిపోయే అవకాశం ఉన్నదని, కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి వాటిని గుర్తించి ఖాళీ చేయించాలని ఎంపీవో చందర్ సూచించారు. గురువారం ఆయన బస్వాపూర్, దేవునిగుట్టతండా, కొత్తపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు మల్లుగొండ, ప్రియాంక తదితరులు ఉన్నారు.

రోగులకు సరిపడా మందులు ఇవ్వాలి

ఇందల్వాయి, జూలై 25: స్థానిక పీహెచ్‌సీని ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షకుడు డాక్టర్ అబ్దుల్ షఫీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసంక్రమిత వ్యాధులైన హైపర్ టెన్షన్, డయాబెటిస్ క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రభుత్వం తరపున ఇస్తున్న చికిత్సపై 16 ఆరోగ్య ఉప కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు.

వన మహోత్సవంలో భాగంగా నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తన సిబ్బందితో కలిసి గురువారం స్టేషన్ ప్రాంగణంలో పలు రకాలను మొక్కలను నాటారు. కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో పిలుపు నిచ్చారు.

–వినాయక్‌నగర్, జూలై 25

వీడని ముసురు

పాండుచెరువు అలుగుపై నుంచి పారుతున్న నీరు

కోటగిరి/ ఖలీల్‌వాడి/రుద్రూర్/ మోర్తాడ్/నవీపేట/శక్కర్‌నగర్/రెంజల్/మాక్లూర్/పాతంగల్/ఇందల్వాయి/ సిరికొండ, జూలై25: జిల్లాలో మంగళవారం నుంచి ముసురు వీడడం లేదు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు వాగులు, చెరువుల్లోకి నీరు వచ్చి చేరుతోంది. పలు గ్రామాల్లో చెరువులు నిండి అలుగులు పారుతున్నాయి వరి సాగు పనులు ఊపందుకున్నాయి. నిజాంసాగర్ ఆయకట్టు కింద వరి నాట్లు ముమ్మరంగా వేశారు. జిల్లాలో మొత్తం 24.6 మి. మీ. వర్షపాతం నమోదైంది. రుద్రూర్ మండలంలోని పలు గ్రామాల చెరువులు నిండి అలుగులు పారుతున్నాయి. చిక్కడ్‌పల్లి చెరువుపూర్తి స్థాయిలో నిండి అలుగు పారింది. రుద్రూర్ చెరువు జలకళ సంతరించుకుంది. పలు గ్రామాల్లో పంటచేలల్లోకి వర్షపునీరు వచ్చిచేరింది. రుద్రూర్, చిక్కడ్‌పల్లి, కొండాపూర్ గ్రామ చెరువులు పూర్తి స్థాయిలో నిండి అలుగులు పారుతున్నట్లు ఇరిగేషన్ ఏఈ శృతి తెలిపారు. బోధన్ పట్టణ ప్రజలకు తాగు, సాగునీరందించే బెల్లాల్ చెరువు, బైపాస్ రహదారి పక్కనే ఉన్న పాండు చెరువు నిండాయి. బోధన్– నిజామాబాద్ రహదారిలోని నర్సాపూర్ వాగులో నీరు పారుతోంది. రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద గోదావరిలో నీరు నిండుగా ప్రవహిస్తోంది. పురాతన శివాలయం చుట్టూ నీరు చేరింది. మండలంలో 22.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ తెలిపారు. మాక్లూర్ మండలంలో బుధవారం నుంచి గురువా రం వర కు 28.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ షబ్బీర్ తెలిపారు. సిరికొండ మండలంలో వరినాట్లు ఉపందుకున్నాయి.

మంజీరాకు జలకళ

పోతంగల్ మండలంలోని మంజీరా నది జలకళ సంతరించుకుంది. మొన్నటి వరకు నీరు లేక ఇసుక దిబ్బలు దర్శనమిచ్చేవి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో మంజీరాలోకి కొంతనీరు వచ్చి చేరింది. కొన్ని గ్రామాల్లో పంట పొలాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది.

కూలిన ఇండ్లు

రుద్రూర్ మండలంలో ఆర్ఐ నజీర్ సిబ్బందితో కలిసి కూలిన ఇండ్లను పరిశీలించి వివరాలు సేకరించారు. రాణంపల్లిలో 11, రుద్రూర్‌లో 5, రాయకూర్‌లో ఒక ఇల్లు పాక్షికంగా కూలినట్లు తెలిపారు. మోర్తాడ్ మండలంలోని దొన్కల్, ధర్మోరా, శెట్‌పల్లి గ్రామాలను ఎంపీవో శ్రీధర్ సందర్శించారు. దొన్కల్ గ్రామంలో కూలిన ఇంటిలో ఉన్న మహిళలను సురక్షిత ప్రాంతానికి తరలించారు. నవీపేట మండలంలోని మద్దేపల్లిలో రాజుకు పెంకుటిల్లు కూలింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు తహసీల్దార్ నారాయణకు విన్నవించారు. పోతంగల్ మండలంలోని పాత జల్లాపల్లి గ్రామంలో ఒక గృహం తడిసి గోడ కూలింది. ఇందల్వాయి మండలంలోని కెకె తండా గ్రామపంచాయతీలో భూక్యా భగవాన్‌కు చెందిన ఇల్లు గురువారం సాయంత్రం కూలింది.

పోతంగల్‌లోని మంజీరా నదికి జలకళ

దొన్కల్ గ్రామంలో కూలిన ఇంటి నుంచి సురక్షితప్రాంతానికి మహిళలను తరలిస్తున్న అధికారులు

పాల్దాలో పంట పొలాల్లోకి చేరిన అలుగు నీరు

పాలాల్లోకి నీరు.. రైతుల ఆందోళన

సారంగాపూర్, జూలై 25: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పాటు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదతో మండలంలోని పాల్దా, తిర్మన్‌పల్లి, కాలూర్, కొండూర్ గ్రామశివార్లలోని ఉన్న చెరువులు జలకళను సంతరించుకున్నాయి. పాల్దా ఊర చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతున్నది. ఈ చెరువు నుంచి అలుగు ద్వారా వచ్చే నీరు మట్టి కాలువ ద్వారా సమీపంలో ఉన్న చిన్నవాగులోకి వెళ్లేవి. కానీ మట్టి కాలువ ఆనవాళ్లు కోల్పోవడంతో అలుగు ద్వారా వస్తున్న నీరు పక్కనే ఉన్న పంట పొలాల్లోకి రావడంతో వరి పంట దెబ్బ తింటున్నదని పలువురు రైతులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ ఏఈ నర్సయ్య చెరువు అలుగును గురువారం సందర్శించగా.. పలువురు రైతులు సమస్యను వివరించారు.

పిచ్చి మొక్కలను తొలగించాలి

డిచ్‌పల్లి, జూలై 25 : మండలంలోని నడ్పల్లి, బర్దిపూర్, ధర్మారం(బీ) మేజర్ గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రోడ్లపై మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మురికినీరు నిల్వ ఉన్న చోట ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించాలని కార్యదర్శులకు సూచించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు.

అదుపులో విష జ్వరాలు

మాక్లూర్, జూలై25: అడవిమామిడిపల్లిలో విష జ్వరాలు అదుపులోకి వచ్చాయని కల్లడి పీహెచ్‌సీ వైద్యుడు ప్రకాశ్‌కుమార్ తెలిపారు. ఐదు రోజుల క్రితం ప్రారంభించిన వైద్యశిబిరం గురువారం కొనసాగింది. విష జ్వరాలతో బాధపడుతున్న 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని ఆయన తెలిపారు. వారిలో 40 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా వ్యాధి నిర్ధారణ కాలేదన్నారు. వైద్య శిబిరంలో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రవీణ్‌రెడ్డి, ఏఎన్ఎంలు సరిత, భాగ్యలక్ష్మి, సుజాత, శ్రీలేఖ, పద్మావతి, శ్రీలత పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

వినాయక్‌నగర్, జూలై 25: జిల్లా కేంద్రంలోని హమాల్‌వాడి ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంట్లో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఇంటి యజమాని పెంటయ్య రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. దుండగులు ఇంటి తాళం ధ్వంసం చేసిలోనికి చొరబడి బీరువాలో ఉన్న 8 తులాల బంగారు నగలను దోచుకుపోయారు. గురువారం ఉదయం యజమాని తిరిగిరాగా బీరువా ధ్వంసం చేసి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. నగర సీఐ నరహరి,త్రీ టౌన్ ఎస్సై ప్రవీణ్ కుమార్ అక్కడికి చేరుకొని క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు.

జక్రాన్‌పల్లి మండలం నారాయణపేట్‌లో..

జక్రాన్‌పల్లి, జూలై 25 : మండలంలోని నారాయణపేట్ గ్రామంలో బుధవారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. గ్రామానికి చెందిన జాన్కంపేట్ లక్ష్మి ఇంటికి బుధవారం రాత్రి 12 గంటల సమయంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. మీ మరిది చనిపోయాడని చెప్పగా ఆమె తలుపు తెరవగానే కత్తి చూపించి బెదిరించారు. ఇంట్లోని రెండు తులాల బంగారు, ఒక పుస్తెల తాడు, కొంత నగదును ఎత్తుకెళ్లారు. లక్ష్మి కొడుకు మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

నగరాభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు విడుదల

కంఠేశ్వర్, జూలై 25 : నగర అభివృద్ధిలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.10 కోట్ల నిధులు ప్రకటించినట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కేశవేణు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి రూ. 6.25 కోట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అదనపు తరగతులు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.1.30 కోట్లు కేటాయించగా..మిగతా నిధులను తాగునీటి వ్యవస్థ కోసం కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

వేల్పూర్, జూలై 25: మోతె ప్రభుత్వ పాఠశాలకు గ్రామంలోని పూర్వ విద్యార్థి ఆనంద్ రూ.10 వేల విలువ గల 30 క్రీడా దుస్తులను అందజేశారు. గురువారం తనతల్లి గంగు చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు అందజేశారు. ఇన్‌చార్జి హెచ్ఎం గణేశ్, రత్నయ్య, కవిత, వ్యాయాము ఉపాధ్యాయుడు సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సు కోరే బడ్జెట్ కాదు

మాక్లూర్, జూలై 25: పార్లమెంట్‌లో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడాకార్పొరేట్ల లాభాల కోసమే పనికి వస్తుందని, ప్రజలకు ఉపయోగపడేలా లేదని న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, అఖిలభారత రైతుకూలీ సంఘం ఎఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. మానిక్‌బండార్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణపై కక్ష పూరితంగా వ్యవహరించిందన్నారు. సమావేశంలో న్యూడెమోక్రసీ నాయకులు సాయరెడ్డి, కృష్ణ గౌడ్, రవి, నగేశ్ పాల్గొన్నారు.

వర్షంలోనే విద్యుత్ పునరుద్ధరణ పనులు

వర్షంలో తడుస్తూ విధులు నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బంది

ఖలీల్‌వాడి, జూలై 25 : కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా కేంద్రంలోని పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో గురువారం వర్షంలోనే పునరుద్ధరణ పనులు చేపట్టిన డీ–2 సెక్షన్ విద్యుత్ సిబ్బంది, ఏఈ సుమితను ఏడీఈ టౌన్ 2 తోట రాజశేఖర్, శ్రీనివాస్ అభినందించారు.

సంక్షిప్తంగా..

● **ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరీ :** జక్రాన్‌పల్లి, జూలై 25 : పడకల్ శివారులోని వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి ధ్వంసం చేసి, అందులోని ఆయిల్‌ను దొంగలించారని ఎస్సై తిరుపతి తెలిపారు. లైన్ ఇన్‌స్పెక్టర్ గూడుమియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

● **వర్షపు నీరు తొలగింపు:** చందూర్, జూలై 25: వర్షాలకు మండల కేంద్రంలోని రోడ్లు జలమయమయ్యాయి. రోడ్లపై నిలిచిన నీటిని ఎంపీవో పంచాయతీ కార్మికులతో గురువారం తొలగింపజేశారు.

● **మృతదేహం లభ్యం:** వినాయక్‌నగర్, జూలై 25: నగరంలోని ధర్మపురి హిల్స్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అజీమ్(55) నాలుగురోజుల క్రితం అదృశ్యమవగా గురువారం ఆయన మృతదేహం సారంగాపూర్ ప్రాంతంలో లభ్యమైనట్లు ఎస్సై మొగులయ్య తెలిపారు. అనారోగ్యం కారణంగా రెండు రోజుల క్రితం మరణించినట్లు పేర్కొన్నారు.

● **రోడ్లను వెంటనే బాగు చేయించాలి:** రుద్రూర్, జూలై 25: మండలంలోని అంబం శివారులో ఉన్న మోడల్ స్కూల్‌కు వెళ్లే దారి వర్షాలకు బురదమయంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు నడిపింటి కార్తీక్ డిమాండ్ చేశారు.

● **విద్యారంగానికి బడ్జెట్ పెంచాలి** -భీమ్‌గల్, జూలై 25: గత సంవత్సరం రూ.2,90,000 కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.19,093 కోట్లు కేటాయించారని, ఈ సంవత్సరం రూ.2,91,000 కోట్ల బడ్జెట్‌లో రూ.21,292 కోట్లు కేటాయించారని టీఎస్ టీయుఫ్ జిల్లా కార్యదర్శి మల్క జనార్ధన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరాయని, నూతన భవనాల నిర్మాణం అవసరం ఉందని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న 15 శాతంలో సగానికి మించలేదని పేర్కొన్నారు.

● **కేజీవీల్ ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన** -ఆర్మూర్‌టౌన్, జూలై25: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ బైపాస్ వద్ద కేజీవీల్ ట్రాక్టర్ డ్రైవర్లకు ఎంవీఐ వివేకానందారెడ్డి గురువారం అవగాహన కల్పించారు. రోడ్డుపై వెళ్తున్న కేజీవీల్ ట్రాక్టర్‌ను ఆపి డ్రైవర్‌కు అవగాహన కల్పించారు. బీటీ రోడ్లపై కేజీవీల్ ట్రాక్లర్లను నడపవద్దని సూచించారు.

● **షెడ్ల నిర్మాణానికి భూమిపూజ-** ఆర్మూర్‌టౌన్, జూలై25: పట్టణంలోని రైతు బజార్‌లో రెండు షెడ్ల నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ రాజు, చైర్‌పర్సన్ లావణ్య గురువారం భూమిపూజ చేశారు. రైతు బజార్‌లో చిరు రైతులకు ఇబ్బందులు కలగకుండా షెడ్లను నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

● **ఉపాధ్యాయులను నియమించాలని వినతి-** నందిపేట్, జూలై 25: స్థానిక ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ మైనారిటీ కమిటీ సభ్యులు డీఈవో దుర్గాప్రసాద్‌కు గురువారం జిల్లా కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. డిప్యుటేషన్‌పై ముగ్గురు ఉపాధ్యాయులను పంపాల్సి ఉండగా ఇద్దరినే పంపారని పేర్కొన్నారు.

● **బోధన్ ఎంపీడీవోగా బాల గంగాధర్** - బోధన్ రూరల్, జూలై 25: స్థానిక ఎంపీడీవోగా బాల గంగాధర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ బదిలీపై రెంజల్‌కు వెళ్లారు.

● **హాస్టల్ సంక్షేమాధికారుల బదిలీ-**శక్కర్‌నగర్, జూలై 25: బోధన్ పట్టణంలోని బీసీ బాయ్స్ ఏ హాస్టల్ వార్డెన్ నవీన్‌ను నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల వద్ద ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్‌కు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఆయన స్థానంలో చందూర్ వసతి గృహం నుంచి చంద్రశేఖర్ రానున్నారు. ఎస్సీ బాయ్స్ కళాశాల హాస్టల్ వార్డెన్ అంజద్‌ను వర్ని వసతిగృహానికి బదిలీ చేశారు. ఈయన స్థానంలో రవీంధర్ భీమ్‌గల్ నుంచి రానున్నారు.

● **'వేల్పూర్‌లో డీజేలు నిషేధం'** - వేల్పూర్, జూలై 25: సెప్టెంబర్‌లో జరిగే వినాయక ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగే డీజేలను పెట్టరాదని వేల్పూర్ గ్రామ కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. గురువారం వివిధ కుల సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే డీజేలను వాడరాదని, బలవంతపు చందాలు వసూలు చేయరాదని, భక్తిశ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించాలని తీర్మానించారు.

● **నేడు కార్గిల్ విజయ్‌దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు-** బోధన్, జూలై 25: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి ధర్మనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

బోధన్ మండలంలోని భవానీపేట్‌లో లక్ష్మీ ఫిలిమ్స్ ప్రొడక్షన్‌పై రెండు రోజుల నుంచి సినిమా షుటింగ్ నిర్వహిస్తున్నారు. తానే హీరో, నిర్మాత, రచయితగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు మినార్‌పల్లి గ్రామానికి చెందిన ఆది నారాయణ తెలిపారు. హీరోగా ఆది, హీరోయిన్లుగా ముంబైకి చెందిన హనిక, మెగా అగర్వాల్ నటిస్తున్నారన్నారు. గురువారం ఓ ఇంట్లో హీరో, హీరోయిన్, విలన్లకు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించారు. సినిమాలో వర్ని మండలం నెహ్రూనగర్‌కు చెందిన నానిబాబు ప్రధాన పాత్రలో కనిపించనున్నారని నిర్మాత తెలిపారు.

– బోధన్ రూరల్, జూలై 25

బోధన్ బ్రాహ్మణ సేవా సమాజ్ కార్యవర్గ ఎన్నిక

శక్కర్‌నగర్, జూలై 25: బోధన్ బ్రాహ్మణ సేవా సమాజ్ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోధన్ మారుతీ మందిర అర్చకుడు ప్రవీణ్ మహరాజ్, గౌరవ అధ్యక్షుడిగా వినోద్ పట్వారీ, ప్రధాన కార్యదర్శిగా ఉమానంద్ వైద్య, కోశాధికారిగా ఐఆర్ చక్రవర్తి (శ్రీ విజయసాయి మేనేజర్), ఉపాధ్యక్షులుగా యోగిరాజ్ వైద్య, విజయ్ కుమార్ కుల్కర్, సంయుక్త కార్యదర్శిగా రాజు కుల్కర్, మహేశ్ జోషి, భాస్కరాచార్య, సంతోష్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా అశోక్‌రావు కులకర్ణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా అధ్యక్షురాలిగా మనీషా మనోజ్ వైద్యలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గెజిటెడ్ అధికారి గణేశ్ రావు కులకర్ణి వ్యవహరించారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ కార్యవర్గం..

బాల్కొండ, జూలై 25: మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్‌ను గురువారం మండల కేంద్రంలోఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింధుల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం హరీశ్, కోశాధికారిగా మేక సాయినాథ్, ఉపాధ్యక్షుడిగా పొన్న రాకేశ్, అదనపు కార్యదర్శిగా నగేశ్‌ను ఎన్నుకున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నందిపేట్, జూలై 25: కొన్ని రోజులుగా దొంగతనాలు ఎక్కువయ్యాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాహుల్ ప్రజలకు సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 లేదా 87126 59861కు సమాచారం అందించాలని సూచించారు. ఇళ్లకు తాళం వేసి వెళ్లేటప్పుడు ఇంట్లో విలువైన బంగారు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచవద్దని, బయటికి కనబడేలా తాళాలు వేయవద్దని సూచించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మొక్క నాటుతున్న భీమ్‌గల్ ఎంపీడీవో సంతోష్‌కుమార్

బోధన్‌రూరల్/ రెంజల్/ భీమ్‌గల్/ బాల్కొండ/ ముప్కాల్/ మాక్లూర్/ ధర్పల్లి, జూలై 25: బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో గురువారం కొనసాగుతున్న అభివృద్ధి పనులను బోధన్ డీఎల్పీవో మధుకర్ పరిశీలించారు. పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని జీపీ కార్యదర్శికి సూచించారు. పంచాయతీ కార్యదర్శి ఓం ప్రకాశ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. రెంజల్ మండలం దూపల్లి గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో కొనసాగుతున్న మరుగుదొడ్లు, తాగునీరు, తరగతి గదుల మరమ్మతు పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట పీఆర్ ఏఈ వినయ్‌కుమార్, కార్యదర్శి శేఖ్ సలాం, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు తాళ్ల సాలింగంగౌడ్, మాజీ సర్పంచ్ బాబన్న తదితరులు ఉన్నారు. భీమ్‌గల్ మండలంలోని మెండోరా, బాబానగర్, బాబాపూర్ గ్రామాలను ఎంపీడీవో సంతోష్‌కుమార్ సందర్శించి వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఏపీవో నర్సయ్య, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ స్వామిదాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు. బాల్కొండ మండలంలోని శ్రీరాంపూర్, చిట్టాపూర్ గ్రామాల్లో ఎంపీవో గంగామోహన్ పరిసరాలను పరిశీలించి లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తొలగింపజేశారు. ముప్కాల్ మండలంలో మురికి కాలువలను ఎంపీవో మహ్మద్ గౌస్ జీపీ సిబ్బందితో శుభ్రం చేయించారు. మాక్లూర్ మండలంలో చిక్లీ గ్రామంలో పారిశుద్ధ్య పనులను డీఎల్‌పీవో శ్రీనివాస్ పరిశీలించారు. ధర్పల్లి మండలంలోని గోవింద్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మఆదర్శ పాఠశాల కింద కొనసాగుతున్న పనులను ఎంపీడీవో బాలకృష్ణ పరిశీలించారు.

విధుల్లో చేరిన ఉద్యోగులు

శక్కర్‌నగర్/సిరికొండ/ ఇందల్వాయి, జూలై 25: బోధన్ మున్సిపల్ మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తోపాటు పలువురు ఉద్యోగులు బదిలీ కాగా.. వారి స్థానంలో వచ్చినవారు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్‌గా భైంసా నుంచి వచ్చిన అక్తర్ అహ్మద్ ఫారూఖీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా జయరాజ్, నలుగురు సీనియర్ అసిస్టెంట్లు, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, నలుగురు బిల్ కలెక్టర్లు విధుల్లో చేరారు. సిరికొండ ఎంపీడీగా తారాచంద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చందూర్ మండలం నుంచి సిరికొండ మండలానికి బదిలీపై వచ్చారు. ఇందల్వాయి మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ఎం.శైలజ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

'అంగన్‌వాడీ' భవనం ప్రారంభం

వేల్పూర్, జూలై 25: రామన్నపేట్ గ్రామంలో అంగన్‌వాడీ భవనాన్ని గురువారం జిల్లా వెల్ఫేర్ అధికారి రసూల్‌బీ, ఉమెన్ కమిషన్ మెంబర్ సూదం లక్ష్మీతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో స్వర్ణలత, సూపర్‌వైజర్ నీరజ, ఎంపీడీవో బాలకిషన్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు మెటీరియల్ అందజేస్తున్న రసూల్‌బీ

మాక్లూర్ మండలంలోని గంగరమంద పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం కోసం కృషి చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు వనిత, పదోన్నతిపై వెళ్లిన రమణాచారి, మనీషాను గురువారం సన్మానించారు. మాజీ సర్పంచ్ అనుగు గంగాధర్, ఎస్ఎంసీ చైర్మన్ రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆర్మూర్ మండలంలోని మిర్దాపల్లి జడ్పీహెచ్ఎస్ నుంచి పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులను వీడీసీ సభ్యులు సన్మానించారు. ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు. –మాక్లూర్/ఆర్మూర్‌టౌన్, జూలై 25

ఆర్మూర్ పట్టణంలోని తెలంగాణ సాం